అక్టోబరు 13 నాటికి బంగాళాఖాతంలో
అల్పపీడనం.. వాయుగుండంగా మారే చాన్స్

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు – తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9059548848

హైదరాబాద్. | ఎడిటర్:- వై. రమ నాగరాజు | సంపుటి:-32 | సంచిక:-219 | శనివారం 03- 10 - 2026

మా ఆస్తులు మీ ఆస్తులు విచారణకు సిద్ధమా?

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

2లో

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?



2లో

- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ

ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా

రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

- శివుడు, రాముడిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగడంపై కిషన్ రెడ్డి అభ్యంతరం
- ఇచ్చిన హామీలు పక్కనపెట్టి కొత్త వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏల్లో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని నిర్ణయించింది. ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై ఏటా రూ.2500 కోట్ల భారం పడనుంది. రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా తలెత్తిన పరిస్థితులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత వర్షాకాలంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు ఉంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం

2లో

ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు నాకుంది

బీజేపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు

- అవకాశం ఇస్తే పోటీ చేస్తానంటున్న చింతల రామచంద్రారెడ్డి
- టికెట్‌పై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానిదేనని వ్యాఖ్య
- దానం అనర్హతపై బీజేపీ న్యాయపోరాటం చేసిందని వ్యాఖ్య
- ఉప ఎన్నికపై బీజేపీలో టికెట్ ఆశావహుల పోటీ - మిగతా 2 లో

షైదుబాయ్ విమానంలో అసలేం జరిగింది?

- ప్లంబర్ ను నెతన్యాహు ఎందుకు అభినందించారు?
- దుబాయ్–టెల్ అవీవ్ విమానంలో పైలట్‌పై దాడి చేసి విమానాన్ని కూల్చేసే కుట్ర
- ప్రాణాలకు తెగించి కాక్‌పిట్ డోర్ తెరిచిన భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్చర్
- కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి దాడిని అడ్డుకుని విమానాన్ని కాపాడిన ఇజ్రాయెలీ ప్లంబర్
- "పెద్ద అడ్డంకి తొలగించావ్" అంటూ ప్రయాణికుడిని మెచ్చుకున్న ప్రధాని నెతన్యాహు

2 లో..

డ్వాక్రా రుణంతో వ్యాపారం వాట్సాప్‌తో ఇంటికే సరుకులు!

- రేపల్లెలో డ్వాక్రా మహిళ జేజమ్మతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- డ్వాక్రా రుణంతో కిరాణా వ్యాపారం.. వాట్సాప్‌తో ఆర్డర్ల స్వీకరణ
- 'వన్ ఫ్యామిలీ–వన్ ఎంట్రప్రెన్యూర్' స్ఫూర్తిదాయకమన్న మహిళ
- స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలని సీఎం చంద్రబాబు పిలుపు
- లబ్ధిదారునికి వృద్ధాప్య పింఛను అందజేసిన ముఖ్యమంత్రి



స్వయం సహాయక సంఘాల ద్వారా లభించే రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు - మిగతా 2 లో

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
శనివారం 03-10-2026

మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి – తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

మొదటిపేజీ తరువాయి – ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు, రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.c

రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి – ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. “హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?” అని ఆయన ప్రశ్నించారు.

ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు నాకుంది

మొదటిపేజీ తరువాయి – ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టాలన్నది నిర్ణయిస్తుందని, తాను మాత్రం టికెట్ ఆశిస్తున్నానని చెప్పారు. దానం నాగేందర్ పార్టీ మారి కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలోనే ఆయన ఎమ్మెల్యే పదవి రద్దు కావాల్సిందని చింతల అన్నారు. దానం అనర్హత కోసం బీజేపీ న్యాయపోరాటం చేసిందని తెలిపారు. హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులోనూ పోరాడామని చెప్పారు. తమ ప్రయత్నాల ఫలితంగానే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని పేర్కొన్నారు. దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్‌పై 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు ఆయనను అనర్హుడిగా ప్రకటించింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఇదే సమయంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికపై బీజేపీలో టికెట్ ఆశిస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. చింతల రామచంద్రారెడ్డి గతంలో ఖైరతాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు టికెట్ రేసుపై ఆసక్తిని పెంచాయి. అయితే అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వమే తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఎనిమిది లోక్‌సభ స్థానాలు గెలిచిందని చింతల గుర్తుచేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించిందన్నారు. ఖైరతాబాద్‌లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఖైరతాబాద్‌ను వదిలి ఎక్కడికీ వెళ్లలేదని, పార్టీ అవకాశం ఇస్తే బరిలోకి దిగుతానని చెప్పారు.

చదువుకు చేయూత.. నిరుపేద విద్యార్థికి అండగా గుమ్మడి రాజలింగం ఫౌండేషన్

స్కూల్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్, బ్యాగ్....

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్‌లోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ఠ ఐ క్లినిక్ అధినేత డా. గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన ఓ నిరుపేద విద్యార్థికి విద్యా అవసరాలను గుర్తించి స్కూల్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్, వాటర్ బాటిల్, స్కూల్ బ్యాగ్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డా. గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ, సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం, అవసరమైన సమయంలో సహాయం అందించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, మానవ సేవలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని అందించడంతో పాటు, అవసరమైన పెద్దలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందించిన సమయంలో వారి ముఖాల్లో కనిపించిన ఆనందం తమకు ఎంతో సంతృప్తిని కలిగించిందని డా. గుమ్మడి కిరణ్ అన్నారు. “పిల్లల ముఖాల్లో కనిపించే చిరునవ్వులే మా సేవా కార్యక్రమాలకు నిజమైన బహుమతి” అని పేర్కొన్నారు. ఫౌండేషన్ స్థాపకులు గుమ్మడి రాజలింగం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విద్య, ఆరోగ్యం, మానవ సేవ అనే మూడు ప్రధాన మార్గాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. చిన్న సహాయం సైతం ఒకరి జీవితంలో పెద్ద మార్పుకు దారితీయగలదని, అందుకే సేవా కార్యక్రమాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, పేదలు, నిరుపేదలు, ఆపన్నులకు అండగా నిలవడానికి గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని డా. గుమ్మడి కిరణ్ వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రి అందడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి – సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్-2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్-2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగష్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.

3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో

జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్-1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్-2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి – భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని జఘూ=ా రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీణూౄా మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ౫ాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

షైదుబాయ్ విమానంలో అసలేం జరిగింది?

సౌదీ అరేబియాలో విమానం సురక్షిత ల్యాండింగ్

మొదటిపేజీ తరువాయి – దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళు _న్న షైదుబాయ్ విమానంలో ఓ పెను ప్రమాదం తృటిలో తప్పింది. మరో 9/11 తరహా విధ్వంసాన్ని తలపించే కుట్రను ఓ ప్రయాణికుడి సాహసం, పైలట్ అసాధారణ ధైర్యం భగ్నం చేశాయి. విమానాన్ని కాపాడి హీరోగా నిలిచిన ఇజ్రాయెలీ ప్లంబర్‌ను ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన చమత్కారభరిత వ్యాఖ్య అందరినీ ఆకట్టుకుంది.

అసలేం జరిగిందంటే..

షైదుబాయ్‌కు చెందిన ళీ1073 విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, ఒమాన్‌కు చెందిన సహ పైలట్ అకస్మాత్తుగా భారతీయ పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. అనంతరం విమానాన్ని నియంత్రణలోకి తీసుకుని, దాన్ని అత్యంత వేగంగా కిందకు డైవ్ చేయించాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ, కెప్టెన్ మచ్చర్ ధైర్యం కోల్పోకుండా కాక్‌పిట్ డోర్‌ను తెరిచి సహాయం కోసం గట్టిగా అరిచారు.

రంగంలోకి దిగిన ప్లంబర్

విమానం ఒక్కసారిగా కిందకు పడిపోవడం, కాక్‌పిట్ నుంచి అరుపులు వినపడటంతో యానివ్ హయున్ అనే ఇజ్రేలీ ప్రయాణికుడు అప్రమత్తమయ్యాడు. వెంటనే కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి, దాడికి పాల్పడుతున్న సహ పైలట్‌ను వెనక్కి లాగేశాడు. అనంతరం విమానం కంట్రోల్స్‌ను పైకి లాగి దాన్ని స్థిరీకరించాడు. తాను చూసిన ‘ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్’ అనే టీవీ సిరీస్ ద్వారా విమాన నియంత్రణలపై తనకు కొంత అవగాహన ఉందని హయున్ తర్వాత చెప్పడం విశేషం. హయున్‌తో పాటు ఇతర ప్రయాణికులు, విమానంలో ఉన్న ఆఫ్-డ్యూటీ పైలట్ల సహాయంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం విమానాన్ని సమీపంలోని సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

“పెద్ద అడ్డంకి తొలగించారు”

ఈ ఘటన అనంతరం ఇజ్రేల్ చేరుకున్న యానివ్ హయున్‌ను ప్రధాని నెతన్యాహు బెన్ గురియన్ విమానాశ్రయంలో వ్యక్తిగతంగా కలుసుకున్నారు. ఆ సమయంలో హయున్ దుస్తులపై ఇంకా రక్తపు మరకలు ఉన్నాయి. ఆయనను అభినందించిన నెతన్యాహు, “మీరు జీవనోపాధి కోసం ఏం చేస్తుంటారు?” అని అడిగారు. అందుకు హయున్, “నేను ప్లంబర్‌ను, డ్రైనేజీల్లో పేరుకుపోయిన అడ్డంకులను తొలగిస్తాను” అని బదులిచ్చారు. దానికి నెతన్యాహు నవ్వుతూ, “ఈసారి మీరు నిజంగానే చాలా పెద్ద అడ్డంకిని తొలగించారు” అని చమత్కరించి ప్రశంసించారు. ఈ ఘటనపై ఇజ్రేల్ దర్యాప్తులో పాలుపంచుకుంటుందని, దీని వెనుక ఇరాన్ హస్తం ఉందేమోనన్న కోణంలోనూ విచారిస్తామని నెతన్యాహు తెలిపారు. అంతేకాకుండా, హయున్ ప్లంబింగ్ వ్యాపారాన్ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ప్రమోట్ చేస్తూ ఆయన ధైర్యాన్ని కొనియాడారు. కెప్టెన్ స్మిత్ మచ్చర్, ప్రయాణికుడు యానివ్ హయున్ ధైర్యసాహసాల వల్లే వందలాది మంది ప్రాణాలతో బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

డ్వాక్రా రుణంతో వ్యాపారం వాట్సాప్‌తో ఇంటికే సరుకులు!

మొదటిపేజీ తరువాయి – ఆర్థిక స్వావలంబన సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో చిరు వ్యాపారాలు ప్రారంభించి, ఆధునిక సాంకేతికతను జోడించి వాటిని విస్తరించుకోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన ‘పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా’ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా, రేపల్లె పట్టణంలోని 4వ వార్డులో ‘శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్’ యజమాని జి. జేజమ్మతో పాటు ఇతర డ్వాక్రా మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. డ్వాక్రా గ్రూప్ బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.2 లక్షల రుణం పొంది, తన కిరాణా దుకాణాన్ని విస్తరించినట్లు జేజమ్మ ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ‘వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్’ నినాదం



తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి వాట్సాప్ ద్వారా ఆర్డర్లు సేకరించి, తన భర్త శ్రీనివాసరావు సహాయంతో నేరుగా ఇళ్లకే డెలివరీ చేస్తున్నామని తెలపడంతో చంద్రబాబు వారి పనితీరును అభినందించారు. ఇదే క్రమంలో పలువురు డ్వాక్రా మహిళలు తమ వ్యాపార ఆలోచనలను, భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. వాట్సాప్ బిజినెస్ వినియోగంపై మహిళలకు ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్న చంద్రబాబు, నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం, జేజమ్మ మామగారైన వెంకటరావుకు ముఖ్యమంత్రి స్వయంగా వృద్ధాప్య పింఛను అందజేశారు. పర్యటన ముగింపులో ఆయన డ్వాక్రా మహిళలతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

‘గజ్వేల్ గడీ’ తర్వాత ఇప్పుడు ‘సిరిసిల్ల గడీ’ని కూలుస్తాం

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు. కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. ‘పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ’ అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన తర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పదవులు దక్కాయని పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివరకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ‘పుట్టింటి సారె’ పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు.

దళితులపై చిన్నచూపా?

అసెంబ్లీలో స్పీకర్‌ను దూషించి అవమానించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడిగి అణగదొక్కారని ఆరోపించారు. దళితులంటే బీఆర్ఎస్‌కు అంత చిన్నచూపా అని ప్రశ్నించారు. ఎర్రవల్లి భూముల ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల అక్రమాస్తులపై లెక్కలు తేలుస్తున్నామని సీఎం అన్నారు. ‘ఎట్ హోమ్’, ‘దక్కన్ స్టార్ హోటల్స్’ పేరుతో ఉన్న ఆస్తులు వారి పేర్లకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అసెంబ్లీలో సమయం లేక కొన్ని విషయాలు చెప్పలేకపోయామని, త్వరలో ‘పార్ట్-2’లో అన్ని వివరాలు బయటపెడతామని ప్రకటించారు.

గాంధీ--శాస్త్రి ఆశయాలే నేటి తరానికి మార్గదర్శకం

కూకట్‌పల్లిలో ఘనంగా జయంతి వేడుకలు -- వడ్డేపల్లి రాజేశ్వరరావు.....

కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి: మహాత్మా గాంధీ జయంతి, భారతదేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహాదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూసాపేట్, బాలానగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, లాల్ బహాదూర్ శాస్త్రి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను, స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో లాల్ బహాదూర్ శాస్త్రి అందించిన సేవలను స్మరించుకున్నారు. అహింస, సత్యాగ్రహానికి గాంధీజీ ప్రతీక ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహాలను ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువలను గాంధీజీ తన జీవితంలో ఆచరించి చూపించారని అన్నారు. ఆయన చూపిన మార్గం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు.

సరళత, నిజాయితీకి శాస్త్రిజీ ప్రతిరూపం

అదేవిధంగా లాల్ బహాదూర్ శాస్త్రి సరళత, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ఆయన చూపిన నాయకత్వం, దేశం పట్ల ఆయనకున్న అంకితభావం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ, శాస్త్రిజీల జీవితాలు, వారి ఆలోచనలు, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.

కార్యకర్తలతో ఆత్మీయంగా 'చాయ్ పై చర్చ'

జయంతి కార్యక్రమాల అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు "చాయ్ పై చర్చ" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. మహనీయుల జయంతి వేడుకలను కేవలం స్మరణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతకు వారి జీవితాల నుంచి స్ఫూర్తి కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమకారుల నిరసనకు బండి రమేష్ మద్దతు

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ.......

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్--1లో తమకు కేటాయించాల్సిన స్థలాలు, ఇళ్ల కోసం ఉద్యమకారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై సంఘీభావం తెలిపారు. ఉద్యమకారుల డిమాండ్లను నేరుగా తెలుసుకుని, వారి పోరాటానికి తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఉద్యమకారులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు, డిమాండ్లు, స్థలాలు మరియు ఇళ్లకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని ఉద్యమకారులు ఆయనను కోరారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఉన్నతాధికారులతో చర్చించి సమస్యకు పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. "ఉద్యమకారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తాను" అని బండి రమేష్ పేర్కొన్నారు. తమ సమస్యలను తెలుసుకుని నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపిన బండి రమేష్‌కు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ స్థాయిలో చర్చించి ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ చూపిన సత్యం అహింస మార్గం నేటి సమాజానికి ఆదర్శం

ఎల్లమ్మబండలో ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు......

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి నివాళులర్పించిన పట్వారీ శశిధర్, దొడ్ల వెంకటేష్ గౌడ్......



శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఎల్లమ్మబండలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీతో కలిసి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ అందించిన అపారమైన సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి మహోన్నత విలువలను తన జీవితాంతం ఆచరించి, వాటిని ప్రపంచానికి చాటిచెప్పిన మహాత్మా గాంధీ ఆదర్శాలు నేటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి అహింసా మార్గంలో నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక మహత్తర ప్రజా ఉద్యమంగా మలిచారని అన్నారు. ఎలాంటి హింసకు తావులేకుండా సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ఆయన పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. గాంధీజీ చూపిన మార్గం కేవలం స్వాతంత్ర్య ఉద్యమానికే పరిమితం కాదని, సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం ద్వారా గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య విభేదాలకు తావులేకుండా ఐక్యతను బలోపేతం చేయడం, శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, సత్యం--అహింస విలువలను ఆచరణలో పెట్టడం ద్వారానే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని వారు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆయన ఆలోచనలు, దేశం కోసం చేసిన త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా యువత గాంధీజీ సిద్ధాంతాలను తెలుసుకుని, సమాజ అభివృద్ధి, ప్రజా సేవ, సామాజిక సమైక్యత కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

అహింసా మార్గంలో స్వాతంత్ర్య స్ఫూర్తి.. మహాత్మునికి ఘన నివాళులు

కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో గాంధీజీ విగ్రహానికి

పూలమాల వేసి నివాళులర్పించిన బండి రమేష్......



శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: సత్యాగ్రహాన్ని ఆయుధంగా చేసుకుని అహింసా మార్గంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో మహత్తర పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ జాతీయ రహదారి పక్కన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కమ్మ సంఘం చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ నాయకుడు లిగొట్టిముక్కల వెంకటేశ్వరరావు (+ు=)లితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రాత్మక పాత్రను స్మరించుకున్నారు.

అహింస, సత్యాగ్రహం.. ప్రపంచానికి ఆదర్శం

మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని నాయకులు పేర్కొన్నారు. హింసకు తావులేకుండా శాంతియుత పద్ధతుల్లో ప్రజా ఉద్యమాలను నడిపించి స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించడంతోనే సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం మరింత బలపడుతుందని తెలిపారు. గాంధీజీ ఆశయాలే నేటి తరానికి మార్గదర్శకం దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలను, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

శ్రీసత్యం--అహింసతో స్వాతంత్ర్య స్ఫూర్తి

జై జవాన్ -- జై కిసాన్‌తో దేశాభివృద్ధికి మార్గదర్శనం.......

గాంధీ, శాస్త్రి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు.......

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: ప్రపంచ అహింసా దినోత్సవం, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. మాదాపూర్‌లోని స్వాతి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర అత్యంత కీలకమని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సత్యం, అహింస అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని సత్యాగ్రహం, సహాయ నిరాకరణ వంటి ప్రజా ఉద్యమాల ద్వారా ఎదుర్కొని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ విశిష్టమైన నాయకత్వాన్ని అందించారని కొనియాడారు.

సత్యం, అహింసే గాంధీజీ మార్గం

మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమర నాయకుడిగానే కాకుండా సామాజిక సంస్కర్తగా కూడా దేశ ప్రజలకు మార్గదర్శకత్వం వహించారని రామస్వామి యాదవ్ పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, గ్రామ స్వరాజ్యం, మహిళల రక్షణ మరియు సాధికారత వంటి అనేక సామాజిక అంశాలపై గాంధీజీ నిరంతరం ప్రజల్లో చైతన్యం కల్పించారని తెలిపారు. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందాలని గాంధీజీ ఆకాంక్షించారని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని వివరించారు.

ప్రపంచ అహింసా దినోత్సవం భారతీయులకు గర్వకారణం

ప్రపంచవ్యాప్తంగా హింస, ఉగ్రవాదం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలతో పాటు దేశాల అభివృద్ధికి కూడా తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని రామస్వామి యాదవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు గాంధీజీ చూపిన అహింసా మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా పాటించడం భారతీయులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అహింసా సిద్ధాంతం ప్రపంచ శాంతికి మార్గదర్శకమని, సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశంలో జాతీయ సమైక్యత, సమగ్రత అత్యంత అవసరమని ఆయన అన్నారు. జాతి నిర్మాణంలో ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, పరస్పర గౌరవం మరియు సామరస్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

శాస్త్రి జీవితం నేటి తరానికి ఆదర్శం

భారతదేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను కూడా ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, మాజీ రైల్వే మరియు హోం శాఖ మంత్రిగా, అనంతరం భారత ప్రధానమంత్రిగా శాస్త్రి దేశానికి విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధతకు ప్రతిరూపంగా శాస్త్రి నిలిచారని అన్నారు. 1965లో భారత్--పాకిస్తాన్ యుద్ధ సమయంలో దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. "జై జవాన్ -- జై కిసాన్" అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థలో రైతుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారని గుర్తుచేశారు.

యువత గాంధీ, శాస్త్రి ఆశయాలను ఆచరించాలి

నేటి యువత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని రామస్వామి యాదవ్ కోరారు. అవినీతి, స్వార్థపూరిత ఆలోచనలను విడనాడి సమాజంలో ఉన్న దురాచారాలు, అసమానతలు, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గం, శాస్త్రిగారు చూపిన నీతి, నిజాయితీ, దేశభక్తి నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక, అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, జి.వి. రావు, సత్యనారాయణ, నందూరి వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులు అర్పించారు. సత్యం, అహింస, నీతి, నిజాయితీ, దేశభక్తి వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

ప్రజాసేవలో శ్రీశైలం గౌడ్ మరిన్ని విజయాలు సాధించాలి

జన్మదిన వేడుకల్లో ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు......

మూసాపేట్ నిలువుటద్దం ప్రతినిధి: మూసాపేట్ డివిజన్ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు రామారాం శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, స్నేహితులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు శ్రీశైలం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీశైలం గౌడ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. శ్రీశైలం గౌడ్ మూసాపేట్ ప్రాంతంలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని సేవా కార్యక్రమాల ద్వారా సహకారం అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా శ్రీశైలం గౌడ్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీశైలం గౌడ్‌తో ఆత్మీయంగా ముచ్చటించి, జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, ఐలయ్య, రామ్మోహన్, సతీష్ గౌడ్, విజయ భవాని, డివిజన్ అధ్యక్షురాలు జానకి, ఈ. సాయి, తులసీరామ్, ప్రశాంత్ రెడ్డి, రవి గౌడ్, సతీష్, పండిత్ రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. శ్రీశైలం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనకు ఆరోగ్యకరమైన, ఆనందమయమైన, సేవామయమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది

ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటీ నియమించింది.......

ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించారు.

కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్.......

కూకట్పల్లి నిలువుటద్దం ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్నేహ వేదిక ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేశారు. తెలంగాణ స్నేహ వేదిక అధ్యక్షుడు కక్కర్ల మధు గౌడ్, హైమావతి, రాంప్రసాద్, గణేష్, రాజయ్య, పద్మ, చిట్టిబాబు, డాకూరి శ్రీనివాస్, చంద్రశేఖర్, గుండు శేఖర్, వాసు, రవితేజలకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీని ఏర్పాటు చేసిందని ఆ కమిటీ ఉద్యమకారులను గుర్తించేందుకు సమావేశాలు ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 చదరపు గజాల స్థలాన్ని ఉద్యమకారులకు ఇస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కక్కెర్ల మధు గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యమ కార్లను గుర్తించ డమే కాకుండా 250 గజాల ఇండ్ల స్థలం, పెన్షన్, గౌరవ స్థానం కల్పిస్తామని ఒక్క కమిటీ కూడా వేశారు అని అన్నారు. బతికి ఉన్నప్పుడే హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి జేఏసీ చైర్మన్ విద్య వెంకట్ మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వీలైనంత త్వరగా ఉద్యమకారులకు ఇచ్చిన ఆమెని నెరవేర్చాలని కోరారు. బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జేఏసీ నాయకులు డి శ్రీనివాసులు, ఝాన్సీ, సముద్రాల కిరణ్, నరసింహా, జస్వంత్ పి. రవీందర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు.

నిష్పలాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
శనివారం 03-10-2026

అంగన్వాడీ కేంద్రాలలో మాయమవుతున్న పోషక పదార్థాలు

కేంద్రాలలో 6,8 మంది పిల్లలు..
ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణలోపం..
ఆయాలు లేని కేంద్రాలు భర్తీ చేయని అధికారులు..
అంగన్వాడీలపై ఐ ఎన్ బి న్యూస్ సీక్రెట్ నిఘా..

హైదరాబాద్ అక్టోబర్ 2 నిలువుటద్దం ప్రతినిధి: అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు ఆయాలు, బోధకులు అ.ఆ లు కూడా నేర్పించకపోవమే కారణం. ఇలాంటి సమస్యలు రంగారెడ్డి జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలో సమస్యగా ఏర్పడింది. శంకర్ పల్లి . శేరిలింగంపల్లి. మారుమూల వీకర్ సెక్షన్ ప్రాంతాలలో ఇలాంటి సమస్యలు కోకొల్లలు. నిరుపేద పిల్లలకు బోధకులు పోషక పదార్థాలు పంపిణీ సక్రమంగా చేయడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల బోధకులు. ఆయాలకు కూర్చోబెట్టి జీతాలు ఇవ్వడంతో ఆయాలు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం నిరుపేదలు ఉన్నచోట అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇలాంటి కేంద్రాలలో ఆయాలు ఉన్న దగ్గర బోధకులు లేరు. ఈ సమస్యలను రంగారెడ్డి జిల్లా ఐసిడిఎస్ అధికారులు నేటి వరకు పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇలాంటి వాళ్లు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నట్లు విశ్వాసంగా తెలుసుకోవచ్చు. పసిపిల్లలకు గుడ్లు. అరటి.పండ్లు. పల్లి పట్టీలు. పాలు. అన్నం ఎలా పెడుతున్నారో..? ప్రశ్నించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. చాలా కేంద్రాలలో అంగన్వాడీ ఆయాలు లేకపోవడంతో ఐసిడిఎస్ అధికారులు చర్యలు తీసుకోకపోవడమే కారణమని తెలుస్తోంది. వీళ్ళ వ్యవహారంపై ఐసిడిఎస్ అధికారులు నేటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. అంగన్వాడీ బోధకులు. ఆయాలు కేంద్రానికి రాకున్నా రిజిస్టర్లలో హాజరు వేసుకుంటుంటారు. రంగారెడ్డి జిల్లాలోని మండల ఐసిడిఎస్ అధికారుల అడ్రస్ ఎక్కడ ఉందో కూడా పిల్లల తల్లిదండ్రులకు తెలియదని సాక్షాత్తుగా చెబుతున్నారు. అదే ఆంధ్రప్రదేశ్లో పిల్లల బాగుకోసం ప్రతిరోజు పర్యవేక్షణ. పిల్లల ఎలాంటి భోజనాలు అందిస్తున్నారు పప్పు నీళ్లు ఉప్పు చారు అన్న చందంగా ఉంటుందా. అనే సమస్యపై పర్యవేక్షణ చేస్తుంటే తెలంగాణలో మాత్రం ఒక్క ఐసిడిఎస్ అధికారులు మాత్రం పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అంగన్వాడి బోధకులు. ఆయాలు రాజకీయ. అధికారులతో కుమ్మక్కు.

రంగారెడ్డి జిల్లాలో మర్రి చెట్టుకు ఊడలు పెరిగినట్లుగా అంగన్వాడి బోధకులు. ఆయాలు పాతుకుపోయారని విమర్శలు వస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు మీడియా వెళితే వాళ్లపై నిందలు మోపడానికి వీళ్ళు సిద్ధంగా ఉంటారు. వీళ్లు రాజకీయ నాయకుల కార్యకర్తలకు పోషకపదార్థాలు అంతర్గాంతంగా పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. బాలింతలకు సకాలంలో గుడ్లు అందించకపోవడంలో రంగారెడ్డి జిల్లా ఐసిడిఎస్ అధికారులు మాత్రం సమాజంలో నిలిచిపోయారు. ఎంతోమంది ఉన్నత చదువులు చదివి పట్టా సర్టిఫికెట్లు చేత పట్టుకొని ఉద్యోగాల వేటలో తిరుగుతున్న వారికి అంగన్వాడీ టీచర్లు ఆయాలను భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది. ఇలాంటి వాళ్లను సస్పెండ్

చేసి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. లేనిపక్షంలో ప్రభుత్వం కూర్చోబెట్టి జీతాలు ఇవ్వవలసి వస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఐసిడిఎస్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యూపిఐ లావాదేవీలపై టారిఫ్ లు అంశంపై చర్చా గోష్టి

శేరిలింగంపల్లి నవంబర్ 2 నిలువుటద్దం ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ157వ జయంతి సందర్భంగా సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన యూపిఐ లావాదేవీలపై టారిఫ్ లు" అంశంపై చర్చా గోష్టి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి , ప్రఖ్యాత ఆర్థికవేత ,మాజీ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్. డీన్ ,సోషల్ సైన్సెస్ స్కూల్ హైదరాబాద్ విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు. మాస్టర్ కార్డ్, వీసా. సంస్థలు యూపీఐ చెల్లింపుల వల్ల నష్టపోతున్నాయని భారత్ అమెరికా వ్యాపార చర్చల సందర్భంగా అమెరికా లేవనెత్తడం వల్ల భారత ప్రభుత్వం రూ.2 వేల పైబడిన యూపీఐ చెల్లింపులపై 0.4% పన్ను విధించడం ప్రజా వ్యతిరేక చర్యగా ప్రొఫెసర్ నరసింహారెడ్డి వర్ణించారు. భారతదేశంలో చలామణిలో ఉన్న యూపీఐ విధానం వల్ల ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. 11 దేశాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. యూపిఐ వాడకం వల్ల సంవత్సరానికి 314 లక్షల కోట్ల రూపాయలు టర్నోవర్ జరుగుతున్నది. అందువల్ల కరెన్సీ ముద్రణ వ్యయం రూ. 57 వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్నట్లు ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయి. మొత్తం లావాదేవీల్లో రూ .2 వేల లోపు లావాదేవీల్లో 95% ఉన్న వాటి విలువ మొత్తం టర్నోవర్ లో 20 శాతానికి లోబడే ఉంది. 80% టర్నోవర్ పై పన్ను విధించే అవకాశం ఉంది. దానిని వాణిజ్య సంస్థలు భరిస్తాయని చెబుతున్న అంతిమంగా అది వినియోధారు లపై పడవచ్చని అభిప్రాయపడ్డారు. సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ ఈ చర్చా గోష్టికి అధ్యక్షత వహించారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా, వృద్ధాశ్రమ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సి ఆర్ ఫౌండేషన్ ఈ చర్చా గోష్టిని ఏర్పాటు చేసింది. తొలుత వృద్ధాశ్రమంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ, మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వర రావు ఆకాంక్షలకు అనుగుణంగా 1999 అక్టోబర్ 2వ తేదీన సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాజకీయాలకు అతీతంగా మహాత్మా గాంధీ జయంతినాడు, వృద్ధాశ్రమం ప్రారంభించు కొని నేటికి 27 సంవత్సరాలు అయిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ కె రజని,సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కంభం పాటి అజయ్ కుమార్, ఫౌండేషన్ ట్రెజరర్ చెన్నకేశవరావు, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జోస్యభట్ల కల్పన, మహిళా సంక్షేమ కేంద్ర సభ్యురాలు వి.లలిత, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ సభ్యులు కనపర్తి జ్యోస్న,రాజగోపాల్ రెడ్డి, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్.రాజేంద్ర రావు,ఐదు కళ్ళు అరుణకుమారి, వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్,ఆశ్రమ వాసులు,తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి లేఖలు

శేరిలింగంపల్లి జర్నలిస్టులు పోస్ట్ కార్డుల ఉద్యమం..

నిలువుటద్దం నవంబర్ 2: శేరిలింగంపల్లి ప్రతినిధి: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజే-ఐ-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్,రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్, శివ ముదిరాజ్, పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్,మల్లేష్ కుమార్, కొమురయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం,రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వర్షాలు.. తెలుగు రాష్ట్రాలకు ఐఎండీ చల్లటి కబురు

నిలువుటద్దం ప్రతినిధి శేరిలింగంపల్లి : ఎండల తీవ్రతతో ఉక్కిరిబిక్కిరవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (×వీణ) చల్లటి కబురు అందించింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ఉత్తర భారతదేశంలో కొనసాగుతున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలలో మాత్రం వాతావరణం మారుతోందని ఐఎండీ వెల్లడించింది. రానున్న కొన్ని రోజుల పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు స్పష్టం చేసింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు అనేక ప్రాంతాలలో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాలలో అక్టోబర్ 2 నుండి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉండగా, అక్టోబర్ 4 నుండి 6 మధ్య కాలంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాలలో కూడా వర్షాలు నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ వాతావరణ పరిస్థితులు అక్టోబర్ 5 వరకు కొనసాగవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉండటంతో ఉక్కబోత నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. దక్షిణాదిలో మారుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావం రాబోయే రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాబోయే రోజులలో వాతావరణ పరిస్థితులను బట్టి మార్పులు ఉండచ్చు.

సత్యం, అహింస, శాంతి మార్గాలే గాంధీజీ చూపిన బాట

చందానగర్లో మహాత్మా గాంధీకి ఘన నివాళులు......

చందానగర్ నిలువుటద్దం ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పాటించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బీసీల సంక్షేమం కోసం చేయి చేయి కలుపుదాం

ఛలో ఓబీసీ సభను విజయవంతం చేయాలి: పట్వారీ శశిధర్......

నల్లగండ్ల నిలువుటద్దం ప్రతినిధి: బీసీల సంక్షేమం, అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ అన్నారు. అక్టోబర్ 4న శంషాబాద్--మాసంపల్లి రోడ్డు వద్ద నిర్వహించనున్న "ఛలో ఓబీసీ సభ--గర్జన" కార్యక్రమానికి సంబంధించి నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బీసీ మహాసభ కోఆర్డినేటర్, డీసీసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జడ్పీటీసీ బండి రామకృష్ణ, పట్వారీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం, అభ్యున్నతి, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కుల గణన ద్వారా ప్రజల జనాభాతో పాటు సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఆ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత లక్ష్యబద్ధంగా రూపొందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 4న శంషాబాద్--మాసంపల్లి రోడ్డు వద్ద నిర్వహించనున్న ఛలో ఓబీసీ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పట్వారీ శశిధర్ కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, టీం పట్వారీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి అక్టోబర్ 2 నిలువుటద్దం ప్రతినిధి: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఆల్విన్ కాలనీ ఫేజ్ 2 కాలనీలలో గాంధీ విగ్రహంల వద్ద మహాత్మ గాంధీ జయంతి వేడుకలు.. సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్. నార్నె శ్రీనివాస రావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్లు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత,దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని చైర్మన్ గాంధీ తెలియచేశారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప మహానుభావుడని పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎల్లవేళలా అనుసరణీయమని తెలిపారు. దేశ పురోగతికి ఆయన అందించిన సేవలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికిపుచ్చుకోవాలని, నేటి యువత ఆయన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిఎసి చైర్మన్ గాంధీపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య

నిలువుటదం ప్రతినిధి అక్టోబర్ 2 శేరిలింగంపల్లి: పీజీ వైద్య విద్యార్థిని కొమటి స్రిజన(27) శుక్రవారం మియాపూర్లోని ఓ హోటల్ గదిలో అనుమానాస్పద పరిస్థితిలో మృతి చెందిందని మియాపూర్ పోలీసులు తెలిపారు పోలీసుల కథనం ప్రకారం . హనుమకొండలో మొదటి సంవత్సరం పీజీ పీడియాట్రిక్స్ చదువుతున్న స్రిజన సెప్టెంబర్ 30న హైదరాబాద్కు వచ్చిన అనంతరం కనిపించకుండా పోయారు. ఆమె మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు మియాపూర్లోని హోటల్ గ్రాండ్ బ్రోచిల్లోని 502వ గదిని గుర్తించారు. స్పేర్ కీతో తలుపు తెరిచి చూడగా, మంచంపై ఆమె మృతదేహం కనిపించింది. మృతురాలి తండ్రి కె. భూమయ్య తన ఫిర్యాదులో రవి కుమార్ అనే వ్యక్తి గతంలో ఆమె బంగారు గొలుసును తీసుకున్నాడని, ఆ తర్వాత ఆమె హైదరాబాద్కు వచ్చినట్లు పేర్కొన్నారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027